తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ ఆదివారం 03-03-2024 పేజీల్-12

# మాస్ కాపీయింగ్‌కు సహకారం..

**ఇద్దరు లెక్చరర్లతోపాటు ఎగ్జామ్ సెంటర్ అధికారుల సస్పెన్షన్**

కామారెడ్డి,మార్చి2: కామారెడ్డి జిల్లా సదాశివ్‌నగర్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఎగ్జామ్స్ సందర్భంగా మాస్ కాపీయింగ్‌కు సహకరించారని ఇద్దరు లెక్చరర్లతో పాటు, ఎగ్జామ్ సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ లను సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం సదాశివ్‌నగర్ జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షల సందర్భంగా సెంటర్ బయట బ్యాగుతో ఓ వ్యక్తి

మిగతా 2లో..



## అభివృద్ధి చెందుతున్న భారత్‌కు

# మోడీ గ్యారెంటీ

### మేనిఫెస్టో రూపకల్పనకోసం ప్రజాభిప్రాయం

### పోస్టర్‌ను ఆవిష్కరించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్,మార్చి2:
అభివృద్ధి చెందుతున్న భారతావనికి మోదీ గ్యారంటీ.. మరోసారి మన మోదీ సర్కార్ పోస్టర్ ను బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. వచ్చే ఎన్నికల కోసం రూపొందించే మేనిఫెస్టో కోసం ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తాం అని కిషన్ రెడ్డి అన్నారు. ప్రజల ఆలోచనల మే-రకు దేశాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా అభిప్రాయ సేకరణ కోసం రూపొందించిన వికసిత్ భారత్ సంకల్ప పత్రంను ఆవిష్కరించారు. బీజేపీ జాతీయ మహాసభల సందర్భంగా వచ్చే 5 సంవత్సరాలకుగానూ ఒక ఎజెండాను రూపొందించాలని నిర్ణయించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ స్వతంత్రంగా 370 సీట్లు, మిత్రపక్షాలతో కలిసి ఎన్డీయేకు 400 సీట్లను చేరుకోవడమే లక్ష్యం అని కిషన్ రెడ్డి అన్నారు . విజయ సంకల్ప యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన వస్తోందని, తెలంగాణలో మెజారిటీ సీట్లు సాధించి కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని ఆశిస్తున్నారు. బీజేపీ జెండాను చూడగానే ప్రజలే స్వచ్ఛందంగా.. 'ఇదే మన మోదీ గ్యారంటీ' అని చెబుతున్నారని పేర్కొన్నారు. విజయసంకల్ప యాత్ర 5 విభాగాలుగా కొనసాగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. మిగతా 2లో..

# అంగన్‌వాడీల్లో సిసి కెమెరాల ఏర్పాటు

### పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా చర్యలు

### అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్,మార్చి2:
అంగన్వాడీల ద్వారా గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా చూడాలని స్పష్టం చేశారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమశాఖపై అధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ హాజరు ఉండేలా చూడాలని ఆదేశించారు. కేంద్రాలకు సొంత భవనాలపై దృష్టి సారించాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బయోమెట్రిక్ హాజరు ఉండేలా చూడాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో మహిళా, శిశు,

మిగతా 2లో..

# హైదరాబాద్‌లో దారుణం..

### మ్యాన్‌హోల్లోకి దిగి ముగ్గురు మృతి

కుల్సుంపురా వద్ద మ్యాన్‌హోల్‌ను శుభ్రం చేస్తుండగా ఊపిరాడక ముగ్గురు పారిశుధ్య కార్మికులు మృతి చెందిన ఘటన నగరంలో కలకలం రేపింది. మృతులను ఎం శ్రీనివాస్ (40), వి. హన్మంత్ (42) ఎం. వెంకటేశ్వర్ రావు (40) గా గుర్తించారు. కుల్సుంపురా సబ్‌ఇన్‌స్పెక్టర్ బి. మన్మోహన్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి 1న శ్రీనివాస్ మ్యాన్‌హోల్ శుభ్రం చేయాడానికి కవర్ తెరిచాడు. బ్యాలెన్స్ తప్పి అందులో పడిపోయాడు. శ్రీనివాస్‌ను కాపాడేందుకు తోటి కార్మికులు హన్మంత్, వెంకటేశ్వర్‌రావు మ్యాన్‌హోల్‌లోకి దిగారు. అయితే వారు విషవాయువు పీల్చి స్పృహతప్పి పడిపోయారు. దీంతో వీరు ముగ్గురు ప్రాణాలు కొల్పోయారు. కాగా.. వారిని ఆదుకునేందుకు ప్రయత్నించిన మరో కార్మికుడు జీవన్ రాజ్ విషవాయువు పీల్చడంతో అస్వస్థతకు గురయ్యాడు. బాధితులు అయ్యప్ప ఇన్‌ఫ్రా కాంట్రాక్టు ఏజెన్సీ రోజువారీ వేతనంపై పని చేస్తున్నారు. కాంట్రాక్ట్ ఏజెన్సీ అయ్యప్ప ఇన్‌ఫ్రా తమ కార్మికులకు శ్వాస మాస్కులు అందించడంలో విఫలమైందని, ఇది ముగ్గురు వ్యక్తుల మరణానికి దారితీసిందని బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పారిశుధ్య కార్మికుల మృతిపై కాంట్రాక్టు ఏజెన్సీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





## భద్రాద్రి ఎఇవోపై విచారణకు ఆదేశాలు

భద్రాద్రి కొత్తగూడెం,మార్చి2: అవినీతి ఆరోపణలపై భద్రాద్రి రామాలయ ఏఈవో శ్రావణ్ కుమార్‌పై విచారణ చేపట్టారు. భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో వసతి గదుల నిర్మాణం అనుమతుల కోసం తమ వద్ద నుండి దేవస్థానానికి చెందిన ఏఈవో రూ.17లక్షలు తీసుకున్నారంటూ ఇటీవల ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు హైదరాబాద్‌కు చెందిన ట్రస్ట్ సభ్యులు.. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషర్‌కు, దేవస్థానం ఈవోకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నివేదికలు పంపాలంటూ దేవస్థానం అధికారులను.. జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. దీంతో ఆలయ ఈవో రమాదేవి.. అంతర్గత విచారణ ప్రారంభించారు. అనంతరం నివేదికను కలెక్టర్‌కు సమర్పించారు. దాతల నుండి డబ్బు తీసుకునే ఆరోపణలపై ఏఈవో శ్రావణ్ కుమార్‌ని వివరణ కోరుతూ దేవస్థానం ఈఓ రమాదేవి మెమో జారీ చేశారు.

## అభివృద్ధి చెందుతున్న భారత్‌కు
# మోడీ గ్యారెంటీ

మొదటిపేజీ తరువాయి..

కొమురంభీమ్ క్లస్టర్, శ్రీ రాజరాజేశ్వర క్లస్టర్, భాగ్యలక్ష్మి క్లస్టర్, కాకతీయ-భద్రకాళి క్లస్టర్, కృష్ణమ్మ క్లస్టర్ల వారీగా రాష్ట్రవ్యాప్తంగా విజయసంకల్ప యాత్రలు జరుగుతున్నాయి. బీజేపీ యాత్రలలో జాతీయ నేతలు, కేంద్రమంత్రులు, బీజేపీ ముఖ్యమంత్రులు, అనేక మంది నాయకులు యాత్రలో పాల్గొన్నారు. గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, విప్లవాత్మక నిర్ణయాలు, సాధించిన ప్రగతిని ప్రజల ముందు వివరిస్తున్నాం.. రెట్టింపు ఉత్సాహంతో యాత్రను నిర్వహిస్తున్నామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా, అన్ని వర్గాల ప్రజలు ఆశించినట్లుగా 2047లో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా, విశ్వగురు



స్థానంలో నిలిపేలా కృషిచేయాలన్నారు. అవినీతి రహిత ప్రభుత్వం, నిస్వార్థంగా సేవ చేసే నాయకత్వం, అన్ని రంగాల్లో విద్య, వైద్యం సౌకర్యాలను మెరుగుపర్చి, ఉపాధి అందరికీ అందుబాటులో ఉండాలన్నారు. విద్య, ఉపాధి, పెట్టుబడుల కోసం ప్రపంచంలో భారతదేశం మార్క్ గా నిలవాలన్నారు. కిషన్ రెడ్డి ఇంకా మాట్లాడుతూ.. 'ప్రధాని నరేంద్ర మోదీ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' నినాదాన్ని కార్యరూపంలో చూపిస్తున్నారు. మా పార్టీ ఎన్నికల ప్రణాళిక (మేనిఫెస్టో – సంకల్ప్ పత్ర కోసం ప్రజాభిప్రాయ సేకరణ కోసం కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించాం. భిన్న రంగాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేలా 'వికసిత్ భారత్ మోదీ కీ గ్యారంటీ' అనే పేరుతో ప్రజాభిప్రాయ సేకరణకు కార్యక్రమాన్ని రూపొందించాం.ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు నేరుగా ప్రజలతో, గ్రూపుల సమావేశాలు, ఇంటింటికీ వెళ్లడం, వివిధ ప్రోగ్రామ్ సెల్స్, పార్టీ నిర్వహించే వివిధ కార్యక్రమాలు, డిజిటల్ మాధ్యమం, నమో యాప్, మిస్ కాల్ నెంబరు, సోషల్ మీడియా (వాట్సాప్) ద్వారా.. ప్రచార, ప్రసార మాధ్యమాల ద్వారా అభిప్రాయ సేకరణ చేస్తాం. పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో మార్చి 15 వరకు జరిగే ఈ కార్యక్రమం చేపడతాం. ఆయా వర్గాల అభిప్రాయాలను ఢిల్లీలోని ఎలక్షన్ మేనిఫెస్టో కమిటీకి చేరవేస్తామని' చెప్పారు. ఇదిలావుంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నారు. ఈనెల 4, 5 తేదీలో ప్రధాని పర్యటన సాగనుంది. ప్రధాని పర్యటనపై తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని పర్యటనకు ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానాలుంటాయని తెలిపారు. ప్రధాని రాష్ట్రానికొస్తే.. గవర్నర్, సీఎం, అధికారులు స్వాగతం పలకటం సంప్రదాయమని.. అయితే ఈ సంప్రదాయాన్ని మాజీ సీఎం కేసీఆర్ తుంగలో తొక్కారని మండిపడ్డారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రధానికి స్వాగతం పలకాలని కోరుకుంటున్నానని... వస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. 4న రాష్ట్రానికి పీఎం మోదీ వస్తున్నారని తెలిపారు. 4న ఆదిలాబాద్‌లో 6వేల 600కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి.. బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు. 5న సంగారెడ్డిలో 9వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు.. బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారన్నారు. మేడిగడ్డకు అందరి కంటే ముందు తామే వెళ్లామని... మేడిగడ్డపై డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన రిపోర్ట్ సరైనదే అని చెప్పుకొచ్చారు. డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్‌ను పొలిటికల్ రిపోర్ట్ అంటూ బీఆర్ఎస్ చేసిన కామెంట్స్‌ను కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు.

## మాస్ కాపీయింగ్‌కు
# సహకారం..

మొదటిపేజీ తరువాయి..

అనుమానాస్పదంగా పోలీసులకు కనిపించాడు. వారిని చూసిన వెంటనే బ్యాగ్ వదిలి పారిపోబోగా పట్టుకున్నారు. అతడిని పట్టుకుని ఎంక్వైరీ చేయగా తన పేరు ఎండీ ఇష్రత్‌అని కాలేజీలో హిందీ లెక్చరర్‌నని చెప్పాడు. బ్యాగులో చెక్‌చేయగా హిందీ ఎగ్జామ్‌కు సంబంధించిన చిట్టీలు కనిపించాయి. చిట్టీలను సెంటర్‌లో ఉన్న లెక్చరర్‌రంజిత్‌కు ఇచ్చేందుకు వచ్చానని చెప్పాడు. దీంతో లెక్చరర్లు ఇశ్రత్, రంజిత్‌పై మాల్‌ప్రాక్టీస్ కింద కేసు నమోదు చేశారు. దీంతో స్పందించిన ఇంటర్?బోర్డు లెక్చరర్లు ఇశ్రత్, బి.రంజిత్?తో పాటు ఎగ్జామినేషన్?సెంటర్‌చీఫ్‌సూపరింటెండెంట్÷-ప్రతాప్‌లింగం, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ రాజాగౌడ్‌లను సస్పెండ్ చేశారు. సెంటర్‌లో కాపీయింగ్ జరగలేదని ఇంటర్మీడియట్ కామారెడ్డి జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో మరో నలుగురు ఇంటర్ విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. శుక్రవారం ఫస్టియర్ స్టూడెంట్లకు ఇంగ్లిష్ ఎగ్జామ్ జరిగగా..కరీంనగర్ లో ముగ్గురు, నిజామాబాద్ లో ఒక స్టూడెంట్ డిబార్ అయ్యారు. వారిపై అధికారులు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేశారు. స్టేట్ అబ్జర్వర్లు ఆదిలాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, వనపర్తి, మేడ్చల్ జిల్లాల్లోని పలు సెంటర్లను తనిఖీ చేశారు. ఇంగ్లిష్ ఎగ్జామ్ కు 5,00,936 మంది అటెండ్ కావాల్సి ఉండగా, 4,80,542 మంది హాజరయ్యారు. మరో 20,394 మంది గైర్హాజరయ్యారు.

# అంగన్‌వాడీల్లో సిసి కెమెరాల ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖ అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. అంగన్వాడీల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. అంగన్వాడీల్లో పౌష్టికాహారం దుర్వినియోగం జరగకుండా లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బయోమెట్రిక్ విధానం ఏర్పాటును పరిశీలించాలని సూచించారు.

అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని భవన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## 11 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత

మఠంపల్లి మార్చి 02 ప్రజా జ్యోతి

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో ఓ ఇంట్లో నిల్వ ఉన్న శనివారం రాత్రి సుమారు 08.00 గంటల సమయంలో మట్టంపల్లి ఎస్సై కి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు గుండ్లపల్లి



గ్రామం నందు ఒక గదిలో అక్రమంగా నిలువ ఉంచిన 11 క్వింటల్ రేషన్ బియ్యం ను స్వాదీనం చేసుకొని సంబందిత వ్యక్తి అయిన తవనం శ్రీనివాస్ రెడ్డి తండ్రి కోటి రెడ్డి అను వ్యక్తి పై మఠంపల్లి ఎస్సీ రామాంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యాదాద్రి కాదు.. యాదగిరిగుట్టనే

**పాతపేరునే కొనసాగిస్తామన్న మంత్రి కోమటిరెడ్డి**
**త్వరలోనే జీవో విడుదల చేస్తామని వెల్లడి**
**కాళేశ్వరానికి చీఫ్ ఇంజనీర్ కేసీఆర్ ఎందుకు వెళ్లలేదని ప్రశ్న**


హైదరాబాద్,మార్చి2: యాదాద్రి కాదు ఇకపై యాదగిరిగుట్టగా పిలువబుడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మారుస్తూ త్వరలోనే జీఓ విడుదల చేస్తామని కోమటిరెడ్డి వెల్లడించారు. ఆయన శనివారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'ఎమ్మెల్యే కేటీఆర్ ఇప్పటికీ తండ్రి కేసీఆర్ చాటు కొడుకే. నేను ఉద్యమాలు చేసి వచ్చాను. మేం జీరో బిల్ ఇచ్చినట్టు.. కేటీఆర్‌కి జీరో నాలెడ్జ్ ఉంది. నాలెడ్జ్ లేని కేటీఆర్ గురించి మాట్లాడడం వృథా. ఫ్లోర్ లీడర్ ఇవ్వకపోతే హరీష్ కూడా బీజేపీలోకి పోతాడు. కాళేశ్వరం కట్టిన చీఫ్ డిజైనర్ కేసీఆర్ మేడిగడ్డ ఎందుకు పోలేదు?. కాళేశ్వరం పనికిరాదని ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ ఇచ్చింది. ప్రజలే కేసీఆర్‌ను నామరూపాలు లేకుండా చేశారు. ఎంపీ అభ్యర్థులపై అంతర్గత సర్వే జరుగుతోంది. భువనగిరి నుండి పోటీ చేయమని రాహుల్ గాంధీని కోరాను. భువనగిరి, ఖమ్మం, నల్గొండలో.. దక్షిణాదిలో టాప్ మెజార్టీ వస్తుంది. మోదీ కంటే రాహుల్ గాంధీ ఎక్కువ మెజారిటీతో గెలుస్తారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.యాదగిరిగుట్టను కేసీఆర్



సీఎం అయిన తర్వాత అభివృద్ధి చేశారు. యాదాద్రిగా పేరు మార్చారు. కానీ యాదగిరిగుట్టగానే ఎక్కువ మంది పిలుస్తున్నారు. అదేపేరు ఉండాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మరోసారి తెరపైకి వచ్చింది. యాదాద్రి పేరును మళ్లీ యాదగిరిగుట్టగా మారుస్తామని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రెండు రోజుల కిందట ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే ఆలయాన్ని సందర్శిస్తారని చెప్పారు. ఆలయ అభివృద్ధిపై రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పుకొచ్చారు. నెల రోజుల్లోగా సమీక్ష సమావేశం నిర్వహిస్తామని అయిలయ్య వెల్లడించారు. క్షేత్రానికి పూర్వం నుంచి ఉన్న పేరును మార్చడం సరికాదన్న అయిలయ్య.. తిరిగి యాదగిరిగుట్టగా పేరు మార్చే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. అయితే యాదగిరిగుట్టగా ఉన్న పేరును మాజీ సీఎం కేసీఆర్ యాదాద్రిగా మారుస్తూ గతంలో నిర్ణయం తీసుకున్నారు. తిరుమల వెంకన్న ఆలయం స్థాయిలో ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో యాదాద్రి అని నామకరణం చేస్తూ.. ఆలయాన్ని పునర్నిర్మించాలని నిర్ణయించినప్పుడు ప్రకటించారు. యాదాద్రి పేరును చినజీయర్ స్వామి సూచించారనే ప్రచారం కూడా జరిగింది. అయితే ఆ తర్వాత యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మారుస్తారనే వార్తలు వచ్చాయి. క్షేత్ర పర్యటనకు అప్పట్లో సీఎంగా ఉన్న కేసీఆర్ వచ్చిన సమయంలో యాదగిరిగుట్ట అనే పేరుతోనే ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటనలు విడుదల చేసింది. దీంతో గుడి పేరును తిరిగి యాదగిరిగుట్టగా మారుస్తున్నారనే వార్తలు వచ్చాయి. అయితే దానిపై ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారిక నిర్ణయం తీసుకుని జీవో విడుదల చేసే అవకాశం ఉంది. యాదాద్రి కాదు ఇకపై యాదగిరిగుట్టగా పిలువబుడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యాదాద్రి పేరును యాదగిరి గుట్టగా మారుస్తూ త్వరలోనే జీఓ విడుదల చేస్తామని కోమటిరెడ్డి వెల్లడించారు.

# ప్లేస్టోర్ నుంచి భారత్ ట్రెండింగ్ యాప్‌ల తొలగింపు

న్యూఢిల్లీ,మార్చి2: దేశంలోని పది పాపులర్ యాప్‌లకు గూగుల్ గట్టి షాక్ ఇచ్చింది. గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఆ యాప్‌లను తొలిగించింది. ఈ యాప్‌లు గూగుల్ ప్లేస్టోర్ బిల్లింగ్ విధానాన్ని అనుసరించడం లేదని వెల్లడించింది. దేశంలో రెండు లక్షలకు మందికి పైగా యాప్ డెవలపర్‌లు ప్లేస్టోర్ బిల్లింగ్ విధానాన్ని అనుసరిస్తున్నారని తెలిపింది. అయితే ఈ పది యాప్‌లు తమ సర్వీసుల కోసం గూగుల్ ప్లే స్టోర్‌కు ఇంకా నగదు చెల్లించలేదని గూగుల్ తన బ్లాగ్‌లో రాసుకొచ్చింది.గూగుల్ తీసుకున్న నిర్ణయంపై ఇన్ఫోఎడ్జ్ వ్యవస్థాపకుడు సంజీవ్ బిఖ్ చందానీ మాట్లాడుతూ.. భారత్ ప్రత్యేకమైన ప్లేస్టోర్‌నుఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత్ మార్కెట్ పై ఆధిపత్యం చెలాయిస్తున్న గూగుల్ ప్లే స్టోర్‌కు పోటీగా డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్‌లో భాగంగా మొబైల్ అప్లికేషన్ స్టోర్ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.ఈ చర్య తర్వాత కుకు ఎఫ్ఎం సీఈవో లాల్ చంద్ బిసు గూగుల్‌ని విమర్శిస్తూ ఎక్స్‌లో ఇలా రాసుకొచ్చారు. "గూగుల్ వ్యాపారం విషయంలో పరమ చెత్త కంపెనీ. వారు భారతీయ స్టార్టప్ సిస్టమ్‌ను కంట్రోల్ చేస్తున్నారు. 2019లో25 రోజుల పాటు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మమ్మల్ని ప్లేస్టోర్ నుంచి గూగుల్ తొలగించింది. ప్లేస్టోర్‌లో యాప్ లేకుండా మా టీమ్ ప్రతిరోజూ ఆఫీసులో పని చేసేటప్పుడు ఆ వాతావరణం ఎలా ఉంటుందో ఊహించండి." అని చెప్పుకొచ్చారు. షాదీ.కామ్ ఫౌండర్ అనుపమ్ మిట్టల్ కూడా ఎక్స్‌లో స్పందిస్తూ ఇలా రాసుకొచ్చారు.. "ఈ రోజు భారతీయ ఇంటర్నెట్ చరిత్రలో చీకటి రోజు. గూగుల్ తన ప్లే స్టోర్ నుంచి అనేక పెద్ద యాప్‌లను తొలగించింది." అని అన్నారు.ప్లే స్టోర్ నుంచి యాప్‌లను గూగుల్ ఎందుకు తొలగిస్తారు.. ఇన్-యాప్ చెల్లింపులపై గూగుల్ 11-26 శాతం సర్వీస్ ఫీజు వసూల్ చేస్తుంది. దీనిపై దేశ స్టార్టప్ కంపెనీల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఇన్-యాప్ చెల్లింపులపై 11-26 శాతం వసూలు చేసే వ్యవస్థను తొలగించాలని మన దేశానికి సంబంధిత అధికారులు కొందరు గతంలో గూగుల్‌ను కోరారు. ఈ వ్యవహారంపై గూగుల్ కోర్టును ఆశ్రయించింది. కానీ ఈ ఘటన కారణంగా ఆ యాప్‌లను గూగుల్ ప్లే స్టోర్ నుంచి తొలగించలేదు. దేశీయ యాప్ డెవలప్పర్లు గూగుల్ ప్లే స్టోర్ బిల్లింగ్ విధానాన్ని సవాలు చేస్తూ గతంలో మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే 2024 ఫిబ్రవరి 9నన జరిగిన విచారణలో ఈ యాప్‌లను ప్లే స్టోర్‌లో సేవ్ చేయడానికి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను మార్చి 19కి వాయిదా వేసింది. ఈ కోర్టు తీర్పుల తర్వాత గూగుల్ ఫీజు వసూలు చేయడానికి లేదా యాప్స్‌ను తొలగించడానికి అనుమతి పొందింది.



### ఎస్పి కార్యాలయంలో ఘనంగా

# స్పీకర్ శ్రీపాద రావు జన్మదిన వేడుకలు



**వికారాబాద్ ప్రతినిధి మార్చి02 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పని చేసిన దుద్దిల్ల శ్రీపాద రావు జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా పోలీస్ కార్యక్రమంలో శ్రీపాద రావు చిత్రపటానికి జిల్లా ఎస్పీ కోటి రెడ్డి, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, వికారాబాద్ డిఎస్పి నర్సింహులు, ఎఆర్ డిఎస్పి వీరేష్, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 8 నుండి టిఎస్పిఎస్ గ్రూప్-1 ఉచిత కోచింగ్

**వికారాబాద్ ప్రతినిధి,మార్చ్02(ప్రజా జ్యోతి):** మార్చ్ 8 నుండి టీఎస్ పీఎస్ గ్రూప్-1 ఉచిత కోచింగ్ నిర్వహించనున్నట్లు టీఎస్ బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత కోచింగ్ ను టీఎస్ బీసీ స్టడీ సర్కిల్, రోడ్ నెంబర్ 8, లక్ష్మీ నగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాదు నందు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన ఆసక్తి గల అభ్యర్థులు మార్చ్ 3 నుండి 7వ తేదీ వరకు నేరుగా పై చిరునామాలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా, రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు 040-24071178 , 040-27077929 నంబర్లలో సంప్రదించాల్సిందిగా ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు

### - డ్రైవర్ పై కేసు నమోదు




**తాండూర్ మార్చి 2 ప్రజా జ్యోతి :-** ఇసుక ట్రాక్టర్ను పట్టుకుని డ్రైవర్ పైకి చేసిన ఘటన శనివారం రోజు చోటు చేసుకుంది. కరణ్ కోట్ ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాండూరు మండలం చెన్గేష్ పూర్ గ్రామంలో ట్రాక్టర్ నంబర్ టిఎస్ 34ఈటిబి 0731 ట్రాలీ నెంబర్ టిఎస్ 34 టిబి 0706 గల ట్రాక్టర్లో ఇసుక తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం రావడంతో ఇస్కట్ ట్రాక్టర్ లో పట్టుకున్నట్లు చెప్పారు. అనంతరం విచారించగా అనుమతులు ఓచోట ఇసుక డంపింగ్ చేసేది మరోచోట ఉండడంతోనే ట్రాక్టర్ డ్రైవర్ పుండికూర ప్రకాశం పై కేసు నమోదు చేశామని చెప్పారు. ప్రభుత్వ అనుమతులు పొందిన ప్రదేశం లోనే ఇసుక డంపు చేయాలని సూచించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## బషీరాబాద్ మండలంలో జోరుగా కొనసాగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ పనులు



**బషీరాబాద్ మార్చి 2 ప్రజ జ్యోతి** బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో జోరుగా కొనసాగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ పనులు బషీరాబాద్ మండలంలో దామర్ చెడ్ గ్రామంలో శనివారం రోజు 10 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ సీసీ రోడ్డు పనులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించడం జరిగింది మా గ్రామానికి నిధులు మంజూరు చేసినందుకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉ ప సర్పంచ్ శాంత్ కుమార్, నరేష్, శ్యామయ్య, సురేష్ గౌడ్, ఫయాజ్, పాష, బాబు సాయప్ప, గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

### - వికారాబాద్ అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్



**ధారూర్ మార్చి 02 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ధరణి ప్రక్షాళనలో భాగంగా ఈ నెల 9వ తేది వరకు పెండింగ్ ధరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని. రెండు టీంల ద్వార పెండింగ్ ధరఖాస్తుల ప్రక్షాళన చేపట్టనైనది ఇందులో భాగంగా శనివారం నాడు వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) లింగ్యా నాయక్ తహసీల్దార్ కార్యాలయంను సందర్శించి ధరణి స్పెషల్ డ్రైవ్ పై తహసీల్దార్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ నెల 9వ తేదీ వరకు మొత్తం పెండింగ్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారించలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షాజిదా బేగం డిప్యూటీ తహసిల్దార్ విజయ్ నాయక్. కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

# కంసాన్ పల్లి గ్రామాన్ని సందర్శించిన తహశీల్దార్ వెంకటేశం



**బషీరాబాద్ మార్చి 2 ( ప్రజా జ్యోతి):** కంసాన్‌పల్లి గ్రామాన్ని శనివారం రోజు స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ వెంకటేశం, గ్రామంలో తిరుగుతూ సిసి రోడ్స్, నర్సరీని పరిశీలించి గ్రామ అభివృద్ధి విషయం విలేజ్ సెక్రటరీ తో మాట్లాడడం జరిగింది. దరణి స్పెషల్ డ్రైవ్ రైతుల పెండింగ్ పాస్ బుక్ ల సమస్యలు ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్, విలేజ్ సెక్రెటరీ, శ్రీశైలం, అంజయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## భూ తగాదంలో జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులచే పరిష్కారం

### - జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి



**పరిగి, మార్చి 02: (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా పరిగి డివిజన్ దోమ మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామ శివారులోని సర్వే నెం. 50/%ూ%/1 గల దానిలో మొత్తం ఎ. 1.09 గుంటల భూమికి సంబందించిన విషయం పైన దోమ మండల నివాసి సయ్యద్ అయ్యూబ్ అలాగే పలు ప్రజా సంఘాల నాయకులు శనివారం జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డితో కలసి ఇట్టి విషయం పైన జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయం పైన ఎస్పీ మాట్లాడుతూ ఈ విషయం సివిల్ కి సంబందించింది కావున జిల్లా కలెక్టర్ అలాగే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకోని వెళ్లి పరిష్కారం చెయడం జరుగుతుందని, అదే విధంగా ఈ విషయంలో ఎవరైనా పోలీస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే వారిపైన కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# గురుకుల ఉపాధ్యాయుడిగా మైల్వార్ వాసి



**బషీరాబాద్ మార్చి 2 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామానికి చెందిన బాలక్రిష్ణన చిన్ననాటి నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి. గురుకుల ఫలితాల్లో గురుకుల టీచర్ గా ఎంపికైనందుకు సంతోషంగా ఉ ందని అన్నారు. ఈ సందర్భంలో బాలకృష్ణ మాట్లాడుతూ ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు మైల్వార్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానని, ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో పీజీ చేసి పోటీ పరీక్షలకు సిద్ధమై టీజీటీ బయోసైన్స్ లో ఉపాధ్యాయ అర్హత సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. తమది ఓ మధ్యతరగతి కుటుంబం అని పేర్కొన్నాడు. తండ్రి ఆర్ఎంపీ డాక్టర్, తల్లి గృహిణి. తల్లిదండ్రుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని కష్టపడి చదివి ఉద్యోగాన్ని సాధించినట్లు పేర్కొన్నాడు. ఈ విషయం తెలుసుకున్న మైల్వార్ గ్రామస్తులు, స్నేహితులు బాలకృష్ణకు అభినందనలు తెలిపారు.

# గీతం స్కాలర్ అన్నా తనూజకు పీహెచ్ డీ



**ప్రజాజ్యోతి/పటాన్ చెరు** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని బి.అన్నా తనూజ సఫాలాను డాక్టరేట్ వరించింది. 'బయోనూ క్రోమోలిక్యూల్స్ లో బెంజిమిడాజోల్ కంజెనర్ల సరస్పర చర్యపై సమగ్ర బయోఫిజికల్, సిద్ధాంతక అధ్యయనం' చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు. మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బిజయ్ కేతన్ సాహు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అధ్యయనం, ప్రయోగాత్మక పద్ధతులను ఉపయోగిస్తూ, పరస్పర చర్యల థర్మోడైనమిక్స్, జీవ పరమాణు నిర్మాణంపై ఉత్పన్నాల ప్రభావాన్ని విశ్లేషించింది. సమగ్ర పరిశోధన పని పరమాణు పరస్పర చర్యలపై మన అవగాహనను పెంపొందించడమే గాక, హేతుబద్ధమైన ఔషధ రూపకల్పన, ఔషధ సరఫరా వ్యవస్థల అభివృద్ధికి లోతైన అవగాహనను కల్పించిందన్నారు. అన్నా తనూజ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బిజెపి పార్టీ గుర్తు గల 95 క్యారీబ్యాగులు స్వాధీనం

– ధారూర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్

**ధారూర్ మార్చి 02 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో బిజెపి పార్టీకి చెందిన నాయకులు బిజెపి గుర్తుగల క్యారీ బ్యాగులను మండల కేంద్రంలో ప్రజలకు పంచుతున్నారన్న సమాచారం మేరకు వెళ్లి పరిశీలించగా బిజెపి నాయకులు అట్టి బ్యాగులను పంపిణీ చేస్తుండడంతో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున వారి వద్ద నుండి 95 బిజెపి పార్టీ గుర్తు గల క్యారీబ్యాగులను స్వాధీనం చేసుకొని తదుపరి వాటిని ఎఫ్ ఎస్టీ టీంకు అప్పగించినట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

# సంస్కృతి పాఠశాలలో ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

– విద్యార్థుల మేధో సంపత్తికి
పాఠశాలలో ఏర్పాటు చేసే విద్య వైజ్ఞానిక ప్రదర్శనలే నిదర్శనం
– ఎంఈఓ ఆంజనేయులు




**కూకట్ పల్లి, మార్చి 02 (ప్రజా జ్యోతి) :** విద్యార్థుల మేధో సంపత్తికి పాఠశాలలో ఏర్పాటు చేసే విద్య వైజ్ఞానిక ప్రదర్శనలే నిదర్శనాలని కుత్బుల్లాపూర్ మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు తెలిపారు. జగద్గిరిగుట్ట రాజీవ్ గడపలోని సంస్కృతి పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024 ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన నమూనాలను పరిశీలించారు. విద్యార్థులు ఎంతో చక్కగా రూపొందించిన మోడల్స్ ను ఆయన అభినందించారు. చిన్నప్పటినుంచే శాస్త్ర విజ్ఞానంపై అవగాహన కల్పించే దిశగా పాఠశాలలు కృషి చేయడం సంతోషకరమన్నారు. పాఠశాల ఏర్పాటు చేసే కార్యక్రమాలకు విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమానికి హాజరైన ట్రస్మ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సంస్కృతి పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుందన్నారు. టీచర్లు విద్యార్థులను ఎంతో చక్కగా తీర్చిదిద్దారని కొనియాడారు. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మోడల్స్ రూపంలో తయారు చేయడమే కాకుండా చక్కగా వివరణ చేశారని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్మా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, వైష్ణవి గ్రూప్ పాఠశాలల చైర్మన్ నర్సింహులు గౌడ్, వివిధ పాఠశాలల కోరస్పాండెంట్స్ నరేందర్, వినోద్, సంస్కృతి పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డమీది బాలరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రంగాదాముని చెరువును అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలి

– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, మార్చి 02 (ప్రజా జ్యోతి) :** రంగాదాముని చెరువు సుందరీ కరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కూకట్ పల్లి లోని రంగదాముని చెరువు పనులను అన్ని విభాగాల అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ చెరువు అభివృద్ధి కొరకు రూ.19 కోట్లు కేటాయించామని చెరువు చుట్టూ ప్రజలకు ఉపయోగ పడే విధంగా వాక్ ట్రాక్, పార్క్ తో పాటు విద్యుత్ దీపాలతో సుందరీకరణ చేసేందుకు ప్రణాళిక చేశామని ఇప్పటికే సగం పనులు పూర్తి చేశామని తెలిపారు. అదేవిధంగా మిగతా పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఏమైనా ఇబ్బంది ఉంటే తనకు తెలపాలని, అంతే కానీ పనుల్లో జాప్యం చేయొద్దని సూచించారు. తనను మూడోసారి అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు మౌలిక సదుపాయాల విషయంలో ఎటువంటి ఇబ్బందీ కలగకుండా ప్రతినిత్యం అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, హెచ్ ఎం డి ఎ రెవెన్యూ, జి హెచ్ ఎం సి ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి

– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, మార్చి 02 (ప్రజా జ్యోతి) :** క్షత్రియ యూత్ ఫెడరేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కుకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు శనివారం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న వేళ వారిని ప్రోత్సహించేందుకు కంపాస్ బాక్స్, పరీక్ష ప్యాడ్ సెట్ ను విద్యార్థులు అందరికీ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారిని అభినందిస్తూ ప్రతి సంవత్సరం విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారికి ఈ విధంగా చేయూతను అందిస్తున్నందుకు అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులు కూడా ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని ఉత్తమ ప్రతిభ కనబరచాలని తల్లిదండ్రుల ఆశల నెరవేర్చి జీవితంలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ పెద్దలు శ్యామల రాజు, క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు సుధీర్ వర్మ , భీమరాజు రాము, కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంతోష్, సెక్రటరీ ప్రభాకర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి


– రూ.10 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభం
– కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, మార్చి 02 (ప్రజా జ్యోతి) :** మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీపురంలో నిర్మించతలపెట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారీ వర్షాలకు అస్తవ్యస్తమైన డ్రైనేజీ స్థానంలో నూతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు రూ.10 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. వచ్చే వానాకాలం నాటికి డివిజన్ పరిధిలోని ఏ కాలనీలో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా పనులను పూర్తి చేస్తామని స్థానికులకు ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే పలు కాలనీల్లో డ్రైనేజీ పైప్‌లైన్లు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. భూమిలో బండ రావడంతో పనులలో అంతరాయం ఏర్పడిందని, ఆశించిన మేర పనులు ముందుకు సాగలేదని, దీంతో కాంట్రాక్టర్ ని మార్చి నూతనంగా పనులను ప్రారంభించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇమ్రాన్, షౌకత్, సలీం, సలీం బై అన్వర్, నిసార్, సంతోష్, నూర్ భాయ్తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

– కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, మార్చి 02 (ప్రజా జ్యోతి) :** పాపిరెడ్డి నగర్ లోని రాజధాని హై స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ గుప్తా ఆహ్వానం మేరకు నేషనల్ మెగా ఆర్ట్ అండ్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని శనివారం పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సహించడం వలన పిల్లలు ఎంతో చురుకుగా ఉండడమే కాకుండా భవిష్యత్తులో వారికంటూ లక్ష్యాన్ని ఏర్పరచుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా రాజధాని హై స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ గుప్తా శ్రీధర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మాయ నరసయ్యలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలకు పరిష్కార చర్యలు

## – కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, మార్చి 02 (ప్రజా జ్యోతి) :** వచ్చే వర్షాకాలం నాటికి ఏ కాలనీలో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా పనులను పూర్తి చేస్తామని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గుడాలో శనివారం నూతనంగా 1 ఫీట్ డ్రైనేజీ పైప్ లైన్ పనులను స్థానిక నాయకులతో కలిసి రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక సదుపాయాలు సమకూరుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్ కుమార్, సూపర్వైజర్ సాయి తోపాటు సీనియర్ నాయకులూ మందాడి సుధాకర్ రెడ్డి, ఫిరోజ్ గుడా కాలనీ అధ్యక్షులు ఆర్.ఏం. సురేష్ స్థానికులు అజీమ–ుద్దీన్, శంకర్ గౌడ్, బాలేష్, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రొ కబడ్డీ లీగ్ టైటిల్ పుణె సొంతం

## – ఫైనల్లో హర్యానా స్టీలర్స్‌పై గెలుపు



**హైదరాబాద్, మార్చి 02 (ప్రజా జ్యోతి) :** ప్రొ కబడ్డీ లీగ్‌కు కొత్త చాంపియన్ పుణెరి పల్టాన్ అవతరించింది. ఉత్కంఠగా సాగిన టైటిల్ పోరులో హర్యానా స్టీలర్స్‌పై అద్భుత విజయం నమోదు చేసింది. నగరంలోని జిఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతిమ పోరులో పుణెరి పల్టాన్ అత్యుత్తమ ఆటతీరు కనబరిచిందని నిర్వాహకులు శనివారం నగరంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తమ డిఫెన్స్ జట్ల నడుమ సాగిన టైటిల్ పోరులో 28–25తో హర్యానా స్టీలర్స్‌పై పుణెరి పల్టాన్ గెలుపు ఢంకా మోగించింది. పుణెరి పల్టాన్ తరఫున పంకజ్ మోహిత్ 9 రెయిడ్ పాయింట్లతో చెలరేగగా మోహిత్ గోయత్ (5), అస్లాం ఇమాందార్ (4), డిఫెండర్ గౌరవ్ ఖత్రి (4) రాణించారు. హర్యానా స్టీలర్స్ తరఫున శివం (6), సిద్దార్థ్ దేశాయ్ (4), వినయ్ (3), మోహిత్ రాణించారు. ఊహించినట్టుగానే ఫైనల్లో ఫలితాన్ని డిఫెన్స్ బలమే శాసించింది. పుణెరి పల్టాన్, హర్యానా స్టీలర్స్ రెయిడింగ్‌లో సమానంగా 17 పాయింట్లు సాధించాయి. డిఫెన్స్‌లో పుణెరి పల్టాన్ 9 పాయింట్లు సహా ఓ ఆలౌట్ బోనస్ దక్కించుకుంది. హర్యానా స్టీలర్స్ ఐదు ట్యాకిల్స్‌కే పరిమితమై టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచింది. ప్రొ. కబడ్డీ లీగ్‌లో వరుసగా రెండో ఏడాది ఫైనల్‌కు చేరుకున్న పుణెరి పల్టాన్ పట్టు పట్టుదలతో టైటిల్ పట్టేసింది.

# విజయ సంకల్పయాత్రకు కళాకారులతో ఘన స్వాగతం


## – పలికిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనూహ్య రెడ్డి



**హైదరాబాద్, మార్చి 02 (ప్రజా జ్యోతి) :** కేంద్రంలో రాబోయే ఎన్నికల్లో 400 సీట్లతో బిజెపి హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, రాష్ట్ర జానపద వృత్తి కళాకారుల సంఘం గౌరవాధ్యక్షురాలు డాక్టర్ జీ.అనూహ్య రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేంద్రలో, తెలంగాణలో మెజార్టీ సీట్లు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చేపట్టిన విజయ సంకల్పయాత్ర విజయవంతంగా సాగిన ముగింపు సంధర్భంగా నారాయణగూడ వైఎంసీఏ కూడలి నుండి బర్కత్‌పుర వరకు కళాకారుల నృత్యాలు, డప్పు సప్పులు, పలు రకాల వాయిద్యాలు చేస్తూ కిషన్‌రెడ్డికి స్వాగతం పలుకుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా అనూహ్యరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి మెజార్టీ ఎంపీ స్థానాలలో విజయం సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి, కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసిన సందర్భంగా 500 మంది కళాకారులతో ఘన స్వాగతం పలుకామని తెలిపారు. ఈ విజయ సంకల్ప యాత్రతో తెలంగాణలో బీజేపీ మరింత బలోపేతం అయ్యిందన్నారు. బిజెపితోనే దేశాభివద్ధి సాధ్యం అవుతుందని, అన్ని వర్గాల ప్రజల అభివద్ధి బిజెపితోనే సాధ్యం అవుతుందన్నారు. కేంద్రంలో బిజెపి హాట్రిక్ విజయంతో అధికారంలో రావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా విజయసంకల్ప యాత్ర విజయవంతంగా ముగిసిన సంధర్భంగా అనూహ్య రెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు కిషన్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు చేసిన వివిధ ప్రదర్శనలు అబ్బురపరిచాయి.

# చర్యలు తీసుకుంటాం కలెక్టర్ శశాంక్ హామీ

## జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



Fight against corruption • Human rights protection • Environmental Justice

జనం కోసం (JANAM KOSAM)

(Regd. No. 1114/2010)

# 2-45/1/101, V.R. Residency, Gauthaminagar, Chandanagar, Hyderabad-500 050.

President : Kasireddy Bhaskara Reddy, Cell : 9618 44 22 44, 9493642244

Vice Presidents : R. Ramchandra Reddy, Hari Priya, Pagadala Venugopal

General Secretary : Nagam Rajasekhar, 9030447882

Joint Secretaries : Nandanam Vishnuduth, Balu Shakunthala, Karanam Rajesh

Treasurer : G. Trinath

Executive Members : M. Krishnaveni, K. Radha Murthy, Y. Srivani, Atiya Sultana, Raj Jaiswal

Date: 01-03-2024
Serilingampally

To
The Collector,
RANGA Reddy District.

Dear sir,

Sub : Stop the illegal construction/encroachments on govt. land in survey no.100 & 101 Miyapur, Serilingampally Mandal, Rangareddy Dist.

It is hereby intimated that there are lot of illegal constructions/encroachments undergoing on government lands in survey no.s 100 & 101, Miyapur, serilingampally mandal.

[illegible]

01 MAR 2024

**శేరిలింగంపల్లి, మార్చ్ 02 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లని మియాపూర్ సర్వే నెంబర్ 100, 101 ప్రభుత్వ భూములు 2003 నుండి సుప్రీంకోర్టు నుండి స్టేటస్కో మెయింటైన్ చేయాలనే ఆదేశాలు ఉన్న భూమి. లోకాయుక్తలో పై భూముల అన్యాక్రాంతంపై 4666/2013/బి1 విచారణ, బై నెంబర్లపై 09/03/2023 నాడు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి సంబంధిత అధికారులపై తీవ్ర వ్యాఖ్యలు చేసిందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ కి వ్రాతపూర్వక ఆధారాలతో కూడిన ఫిర్యాదులను జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి చేయడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి భాస్కరరెడ్డి మాటాడుతూ%శా% 66/ఏ పేరుతో మరియు 7 బై నెంబర్లపై కబ్జాలు, జీహెచ్ఎంసీ అవినీతి అనుమతులు, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలను ఆధారాలతో కూడిన ఫిర్యాదుకు స్పందించారని అన్నారు. హెచ్ఎండీఏ ఆధీనంలో ఉన్న ఈ 100,101 భూముల కబ్జాలను అరికట్టి సంరక్షించాలని హెచ్ఎండీఏ కమీషనర్ దానకిషోర్ కు,అధికారిణి ఐఏఎస్ అమ్రపాలికి, రాజేంద్రనగర్ ఆర్డీవో, శేరిలింగంపల్లి వెస్ట్ జోన్, జోనల్ కమీషనర్ కార్యాలయంలో, శేరిలింగంపల్లి తహసీల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. చర్యలు తీసుకోనిపక్షంలో సుప్రీంకోర్టు, లోకాయుక్త దృష్టికి తీసుకెళ్తామని అధికారులను జనంకోసం హెచ్చరించింది.బైనెంబర్ల రిజిస్ట్రేషన్లు చేస్తున్న దొంగలకు బేడీలు వేయండి – జనం కోసం...30 ఏండ్ల కింద ఐన దీప్తిశ్రీనగర్ లేఅవుట్ కు నేటికీ బైనెంబర్లతో రిజిస్ట్రేషన్ చేస్తున్న దొంగలను, దీప్తిశ్రీనగర్ సొసైటీ పేరుతో బయటి వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేస్తున్నారని, వారిని పట్టుకొని, బేడీలు వేసి కటకటాల్లోకి నెట్టినప్పుడే ఈ బైనెంబర్ల బాగోతం ఆగుతుందని, అధికారులు ఆ దిశలో దర్యాప్తు చేయాలని జనం కోసం అద్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు. బైనెంబర్లకు అనుమతులిచ్చిన అధికారులను సస్పెండ్ చేయాలి.బైనెంబర్లపై అవినీతికి పాల్పడి అనుమతులు ఇచ్చిన అధికారులను సస్పెండ్ చేయాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు.

# సైన్స్ ఫెయిర్ వల్ల విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయవచ్చు

## – ఎస్ఆర్‌డిజి సంస్థల డిప్యూటీ జనరల్ మేనేజర్ అరుణ



**కూకట్ పల్లి, మార్చి 02 (ప్రజా జ్యోతి) :** సైన్స్ ఫెయిర్ వల్ల విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయవచ్చు అని ఎస్ ఆర్ డి జి సంస్థల డిప్యూటీ జనరల్ మేనేజర్ అరుణ అన్నారు. కూకట్ పల్లి శుభోదయ కాలనీలోని ఎస్ ఆర్ డి జి స్కూల్లో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఆర్ డి జి సంస్థల డిప్యూటీ జనరల్ మేనేజర్ అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే సైన్స్ ఫెయిర్ వల్ల విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసే అవకాశం కలుగుతుందని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు సైన్స్ పట్ల, ప్రకృతి పట్ల అవగాహన ఏర్పడడంలో సైన్స్ ఫెయిర్లు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుంది

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్

## ఉద్యోగాల భర్తీకై చిత్తశుద్ధితో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం

## రాష్ట్రంలో కొనసాగుతున్న కొలువుల జాతర



**యాచారం, మార్చి 02 (ప్రజాజ్యోతి):** ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా హామీలను అమలు చేస్తూ ముందుకెళ్తుందని వందరోజుల లోపే రెండు నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగుల పాలిట ఆశాదీపంగా నిలిచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు. శనివారం ఆయన యాచారంలో మాట్లాడుతూ.. టీఎస్పీఎస్సీ ద్వారా గ్రూప్ –1 నోటిఫికేషన్ తోపాటు గత రెండు రోజుల క్రితం డీఎస్సీ మెగా నోటిఫికేషన్ ను విడుదల చేయడంతో రాష్ట్రంలో కొలువుల జాతర కొనసాగుతుందని నిరుద్యోగ యువత జీవితాల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అన్నారు. రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వకపోగా గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించలేదని ప్రశ్నపత్రాల లీకులతో గత ప్రభుత్వం నిరుద్యోగ యువతతో చెలగాటమాడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అన్ని శాఖల్లో ఉన్న ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రక్షాళన చేస్తుందని నోటిఫికేషన్ల విడుదలతో దాదాపు రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసేందుకై సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు. ఉద్యోగ నియామకాల ప్రక్రియ ఇలానే కొనసాగాలని కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగ యువత అండగా ఉండాలని కోరుకుంటూ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా జననాయకుని జన్మదిన వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు డోకురి ప్రభాకర్ రెడ్డి



**(ప్రజాజ్యోతి మార్చి02 తలకొండపల్లి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా కార్యకర్తలు జరపడం జరిగింది శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఎక్స్ రోడ్ నుండి బస్టాండ్ ఆవరణంలో ప్రభాకర్ రెడ్డికి కార్యకర్తలు కేక్ కటింగ్ చేయడం జరిగింది అక్కడ నుంచి సంగాయ పల్లి ఫాంహౌస్ వరకు భారీ ర్యాలీతో చేరుకొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ప్రభాకర్ రెడ్డికి జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా కల్వకుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి విచ్చేసి,డోకూరు ప్రభాకర్ రెడ్డికి కేక్ కట్ చేపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో మండలంలోని అన్ని గ్రామాల మాజీ సర్పంచులు ఉప సర్పంచ్ సర్పంచులు వైస్,ఎంపిటిసి స్థానిక ఎంపీటీసీలు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ కిసాన్ సెల్ డీసీసీ కార్యదర్శులు రంగ రెడ్డి జిల్లా నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల వివిధ అనుబంధ సంఘల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెల్ ఫోన్‌ల రికవరీ.. బాధితులకు అందజేత

– ఐఎంఈఐ, సిఈఐఆర్ ద్వారా దరఖాస్తుల నమోదు దర్యాప్తు

– పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు




**ఇబ్రహీంపట్నం, మార్చి 02 (ప్రజాజ్యోతి):** పోగొట్టుకున్న దొంగలించబడిన స్మార్ట్ ఫోన్లను రికవరీ చేసి ఇబ్రహీంపట్నం పోలీసులు బాధితులకు అందజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు శనివారం దర్యాప్తు చేపట్టిన పోలీసులు సెల్ ఫోన్ ల ఐఎంఈఐలను, సిఈఐఆర్ దరఖాస్తులలో నమోదు చేసి దర్యాప్తు చేయగా మొత్తం 18 విలువైన స్మార్ట్ ఫోన్లను రికవరీ చేశామని సెల్ ఫోన్ల విలువ సుమారు రూ. 4,50,000 ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. రికవరీ చేసిన సెల్ ఫోన్లను ఏసీపి కేపీ రాజు ఇతర పోలీసులు బాధితులకు అందజేశారు. పోగొట్టుకున్న, దొంగిలించబడిన సెల్ ఫోన్ల విషయంలో బాధితులు ఆందోళన చెందవద్దని ఈఎంఐ నెంబర్లతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఏసిపి సూచించారు. సెల్ ఫోన్లు రికవరీ చేసిన క్రైమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ నగేష్, కోటేశ్వరరావు, బాబురావు, శ్రీలత, కవిత, ఏసీపిలకు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, ఎస్సైలు మారయ్య, మైబెల్లి, పి నాగరాజు, కృష్ణారెడ్డి, పోలీసు సిబ్బంది ఇతరులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులను చేర్పించండి

– టిజిసిజిటిఎ జెనరల్ సెక్రటరీ శ్యామ్ సుందర్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గేజటెడ్ టీచర్ల సంఘం శనివారం డైరీ గోడ పత్రిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి హెచ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో టి జి సి జి టి ఏ సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రటరీ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థు లను చేర్పించండి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో డా డి సుజాత, ఎం డి సలీం పాషా, డా పి. అయోధ్య రెడ్డి, డా సి హెచ్ మధు సుధన్, డా. వాసం శ్రీనివాస్ డా ఈ. శ్రీనివాస్ డా టి. మల్లేషం, డా. వేణు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైన ఎల్లపుడు సంతోషంగా ఉండటం నేర్చుకోవాలి: జిల్లా ఎస్పీ రితిరాజ్






**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి :** విద్యార్థులు తమ లక్ష్య సాధనకు స్కూల్ దశ నుండే గొప్ప వ్యక్తులకు సంబంధించిన మంచి బుక్స్ చదవడం అలవర్చుకోవాలని, అలాగే మంచి స్నేహితులను కూడ ఎంపిక చేసుకోవడం అవసరం అని జిల్లా ఎస్పీ రితిరాజ్ విద్యార్థులకు సూచించారు. శనివారం గద్వాల్ పట్టణ శివారు లోని వీరాపురం దగ్గర వున్న ఎస్. ఆర్. స్కూల్ యాజమాన్యం విన్నపం మేరకు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఇంటరాక్ట్ సెక్షన్ నిర్వహించి విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చడం తో పాటు లక్ష్యాన్ని ఎలా చేరాలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థులు జీవితం లో ఉన్నత విజయాలను అందుకోవడానికి గొప్ప గొప్ప విజయాలు సాదించిన వారి చరిత్రలను , వారికి సంబంధించిన బుక్స్ ను చదవడం అలవర్చుకోవాలని మరియు విద్యార్థిగా ఎదిగే క్రమం లో తోటి స్నేహితులను మంచి వారిని ఎంపిక చేసుకోవాలని అన్నారు. సబ్జెక్టు లలో వచ్చే తక్కువ మార్కులను చూసి నిరాశ చెందవద్దు అని, నిరాశ చెందడం వల్ల సమయం వృధా అవడం తో పాటు మానసికంగా బాధను కలగజేస్తుంది అని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఎల్లప్పుడూ సంతోషంగా ఉండటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పై తరగతుల విద్యార్థులు ఇప్పటి నుండే లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ దిశగా కష్టపడాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక డ్రీమ్ ను ఎంపిక చేసుకొని అందుకు ఏమీ చేయాలో, ఎలా చేస్తే చేరుకోగలమో ఆలోచించాలని అన్నారు. అందుకు క్రమ శిక్షణ కూడ అవసరం అని క్రమ శిక్షణ అనేది జీవితం లో రొటీన్ బాగం కావాలని అన్నారు. ఎన్నో ఫేలుర్ తరువాత సక్సెస్ వస్తుందని కావున లక్ష్యాన్ని చేరే క్రమం లో ఎన్ని ఓటములు చెందిన ప్రయత్నం చేయడం అపవద్దని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యల పై ఫైట్ చేస్తూ ముందుకెళ్లాలని,విద్యార్థులు రోజు ఫిజికల్ యాక్టివిటీస్ చేయలని తద్వారా ఫిజికల్ గా స్ట్రాంగ్ అవుతారని అందుకు రోజు గేమ్స్ అడటం, రన్నింగ్ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. మీ తల్లదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని, మీరూ ఏమి కావాలని అనుకుంటున్నారో వారికి తెలియజేసి నచ్చజెప్పాలి అని అన్నారు. మరియు హెల్మెట్ పెట్టుకోక పోవడం వంటి చిన్న చిన్న తప్పిదాల వాళ్ల ప్రతి సంవత్సరం ఎంతోమంది మరణిస్తున్నారు అనీ రోడ్ సేఫ్టీ నియమాలు పాటించడం ఎంత అవసరమో విద్యార్థులకు తెలియజేశారు. ఆనంతరం విద్యార్థులు చదువులో, జీవిత లక్ష్యాలను చేరే క్రమంలో ఉన్న సందేహాలను ఎస్పీ మేడమ్ గారిని అడిగి నివృత్తి చేసుకున్నారు. అలాగే ఎస్పీ విద్యార్థి దశ లో ఎదు- రయ్యే సమస్యలను ఎలా అధికమించారో విద్యార్థులకు తెలియజేశారు. పోలీస్ శాఖ గద్వాల్ ప్రజలకు ఏలాంటి సేవలు చేయలని అనుకుంటున్నారు అన్న విద్యార్థి ప్రశ్నకు ప్రజలు తాము సురక్షితంగా ఉన్నాము అనుకునే విధంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఆర్. స్కూల్ పాఠశాల డైరెక్టర్ రాములు , ప్రిన్సిపాల్ నిది చౌహాన్ ,పాఠశాల స్టాఫ్ మరియు 500 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రికార్డుల తనిఖీ అనుమతికి దరఖాస్తు చేసిన కౌన్సిల్ ఫర్ సిటీజేన్ రైట్స్ సంస్థ



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట మున్సిపాలిటీ లో టౌన్ ప్లానింగ్ సెక్షన్ కు సంబదించి ఆర్టీఐ చట్టం ద్వారా రికార్డుల తనిఖీ చేయడానికి కౌన్సిల్ ఫర్ సిటీజేన్ రైట్స్ సంస్థకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సమాచార హక్కు చట్టం ద్వారా ఆ సంస్థ ప్రతినిధిలు శ్రీనివాస్, గుండ్ల శివచంద్రంలు శనివారం మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణికి దరఖాస్తు అందించారు. సందర్భంగా సీసీఆర్ సంస్థ జిల్లా అధ్యక్షులు గుండ్ల శివచంద్రం,స్టేట్ మీడియా కో ఆర్డినటర్ సాజిద్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రజలకు సేవకులని వారు పారదర్శకంగా ఉంటేనే ప్రజలకు అత్యుత్తమ సేవ అందించవచ్చన్నారు. అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలన అందించాడనికే ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని కూకటి వేళ్ళతో పెకిలించాడానికి కౌన్సిల్ ఫర్ సిటీజేన్ రైట్స్ సంస్థ పనిచేస్తుందని అన్నారు. ఆర్టీఐ చట్టం సామాన్యుల చేతిలో బ్రహ్మాస్త్రం అని, చట్టాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులను ప్రతి ఒక్క భారత పౌరులు తనిఖీ చేసుకునే అవకాశాన్ని భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం ద్వారా కల్పించిందని చెప్పారు.

**జిల్లా కలెక్టర్‌ను కలిసిన సీసీఆర్ సంస్థ సభ్యులు**

సిద్దిపేట జిల్లాకు వచ్చిన నూతన కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని శనివారం కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సిద్దిపేట జిల్లాలో నిర్మితమైన మల్లన్న సాగర్ రిజర్వాయర్లు ముంపునకు గురైన ప్రజలకు ఇప్పటివరకు సరైన న్యాయం జరగలేదని నాలుగు సంవత్సరాల నుండి కొంతమంది ఇంకా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల కోసం ఇతరత్రా పరిహారాల కోసం వేచి చూస్తున్నారని దీనిని త్వరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముంపు బాధితులందరికీ న్యాయం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు సంపత్, రాజయ్య, పాల్గొన్నారు.


## మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

– కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ శ్యామల సంతోష్



చిన్నకోదూర్,మార్చి2(ప్రజాజ్యోతి): గత రెండు రోజుల క్రితం సిద్దిపేట జిల్లా ఐక్రిరి చెప్యాల గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని.కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ శ్యామల సంతోష్ అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీవిగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండకులను కఠినంగా శిక్షించాలని అన్నారు .లేని పక్షాన జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తపస్వి ఫౌండేషన్ సభ్యులు



చిన్నకోదూర్ , మార్చి02 (ప్రజా జ్యోతి ):1990–91 ఎస్ ఎస్ సి చదివిన విద్యార్థులు అందరు కలిసి పలు సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహించారు. అందులో చిన్నకోదూర్ లో హెల్త్ క్యాంప్, స్కూల్ పిల్లలకు బుక్స్, స్కూల్ ఫస్ట్ వారికీ నగతు బహుమతి ఇలా ఇప్పటిదాకా పలు కార్యక్రమాలు చేసినారు.కానీ వారిలో ఒకరు జి యాదగిరి 16–2–24 రోజు శివైక్యం చెందినరు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి పిల్లల కోసం వారి తపస్వి ఫౌండేషన్ ప్రెసిడెంట్ వి భాస్కర్ ఆధ్వర్యంలో ప్రతి మిత్రుడు వారి ఒవన శక్తి తో అందరం కలిసి వారికీ. 65000.00 రూపాయలు.. జమ చేసిన వారి భార్య జి భాగ్యలక్ష్మి పేరున పోస్ట్ ఆఫీస్ లో పిక్స్ చేసి బాండ్ చేసి కుటుంబ సభ్యులకు అందివ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాసాగర్, కృష్ణమూర్తి,రామ్ రెడ్డి ,మురళి ,లక్ష్మణ్, కవిత ,బాలకృష్ణ,శ్రీనివాస్, మహంకాళి, శ్రీనివాస్, శంకర్, గణపతి, కృష్ణ, ఎల్లయ్య ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల పొట్ట కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

చిన్నకోదూర్ ,మార్చి 2 (ప్రజా జ్యోతి) విద్యుత్ సరఫరా నిలిపివేత చిన్నకోదూర్. గోనెపల్లి 33/11. కె.వి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఇండస్ట్రియల్ ఫిడర్స్ రామునిపట్ల. గోనెపెల్లి. విద్యుత్ సరఫరా నిలిపివేయడం సరికాదన్నారు .ఈ సందర్భంగా బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జ రాజు మాట్లాడుతూ చేతికొచ్చిన పంట రైతన్నలను పొట్ట కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంలో ఎండాకాలం రాని వానకాలంగాని ఏ కాలమైనా రైతన్నల కష్టాలు లేవన్నారు.కరెంటు అందించిన రోజులు ఉన్నాయి కానీ ఈకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతన్నలను పొట్ట కొట్టడం ఒక శాపంగా మారిందని అన్నారు. కరెంటు కష్టాలు రైతన్నలకు కంటతడి పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.గతంలో బిఆర్ఎస్ పార్టీ 24 గంటల కరెంటు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తే ఇప్పుడు రైతన్నలకు మూడు గంటలు కూడా సరిగ్గా కరెంటు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

చేర్యాల ప్రజాజ్యోతి : చేర్యాల మండలం పాత దొమ్మాట గ్రామంలో శనివారం ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో ఎస్ఐ దామోదర్ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇసుక, పిడిఎస్ బియ్యాన్ని, అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని చేర్యాల ఎస్ఐ దామోదర్ తెలిపారు.



### జాలపల్లి గ్రామ శివారులో ఇసుక అక్రమ

## డంపును పట్టుకున్న చేర్యాల సిఐ శ్రీను, మద్దూర్ ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ



చేర్యాల(మద్దూర్) ప్రజాజ్యోతి : ఉమ్మడి మద్దూరు మండలం జాలపల్లి గ్రామ వాగు వద్ద కొంతమంది వ్యక్తులు ఇసుక డంపును ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా అమ్మడానికి నిలువచేసి ఉంచారు సమాచారం తెలుసుకున్న సిఐ శ్రీను , మద్దూర్ ఎస్ఐ, వెళ్లి డంపులను గుర్తించి దుళ్మిట్ట తహసిల్దార్ కు అప్పగించారు . సందర్భంగా చేర్యాల సిఐ శ్రీను మాట్లాడుతూ చేర్యాల సర్కిల్ పరిధిలోని ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక డంపులు నిలువ చేసి ఉంచిన వారిపై చట్ట ప్రకారము కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తోంది: ప్రిన్సిపాల్ పి శ్రీధర్




మల్కాజిగిరి, మార్చి మార్చి 2, (ప్రజాజ్యోతి): సైన్స్ ఫెయిర్ తో విద్యార్థుల్లో ప్రతిభ వెలుగులోకి వస్తోందని ప్రాబెల్స్ గార్డెన్ పాఠశాల ప్రిన్సిపాల్ పి.శ్రీధర్ అన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమా న్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టపడి చదివితే జీవితంలో ఉన్న త శిఖరాలను అదిరోహిం చ వచ్చునన్నారు. సైన్స్ ఫెయిర్, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఉపయోగ పడుతుందని తెలిపారు. అందుకే పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాల నిర్వహ ణ వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను గుర్తించగలమన్నారు. వారికి ఏ రంగంలో నైపు ణ్యం ఉందో తెలుస్తుంద న్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వ హిస్తామని ఆయన తెలి పారు. ఇందులో ఒకటవ తరగతి విద్యార్థిని బద్దుల దివ్యాంక యాదవ్ చేసిన ప్రాజెక్టు అందర్నీ ఆకట్టు కుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి: కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మార్చి 2, (ప్రజాజ్యోతి): కాలనీలలో నెలకొన్న సమస్యల పరి ష్కారానికి తన శాయ శక్తులా కృషి చేస్తున్నట్లు మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ తెలి పారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని సఫిల్ గూడ, బలరాంనగర్, ఆనంద్ బాగ్,విష్ణుపురి కాలనీల్లో ట్రాఫిక్, ఇంజ నీరింగ్, టెలి కామ్, శాని టరీ, రాంకీ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సఫిల్ గూడ చౌరస్తాలో ఉన్న రాళ్లను, గోడను తొలిగించి రోడ్డు ను వెడల్పు చేయించారు. ఆనంద్ బాగ్ చౌరస్తాలో టెలికామ్ బాక్స్ జరపాల ని, రోడ్ ప్యాచ్ వర్క్స్ పూర్తి చేయాలని కార్పొరేటర్, టెలికామ్, ఇంజనీరింగ్ అధికారు లను ఆదేశించారు. బలరాంనగర్ లో శానిటేషన్ సిబ్బందితో కలిసి శానిటే షన్ డ్రైవ్ నిర్వహించారు. సివరేజ్ పైప్ లైన్ పనులు చేపట్టాలని వాటర్ వర్క్స్ మేనేజర్ కు సూచించారు. సఫిల్ గూడ ట్యాంక్ బండ్ విస్తరణ, ఆధునికరణకు ప్రతిపాదనలను తయారు చేయాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. రోడ్ పై చెత్త చెదారం లేకుండా కృషి చేసిన శానిటైజషన్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ శివ శంకర్, జిహెచ్ ఎంసి అధికారులు రమేష్, దీపక్, శానిటేషన్ శ్రీనివా స్, బాలమణి,గిరి, ఊర్మి ళ, సురేందర్ రెడ్డి, దేవేంద ర్, గోపాల్, సూరజ్ సింగ్, సునీల్ యాదవ్, అద్వత్ కుమార్, నాగరాజ్, శ్రీని వాస్ తదితరులు పాల్గొ న్నారు.

# చిన్నారులకు 'పల్స్ పోలియో' చుక్కలు వేయించండి

## – కార్పొరేటర్ సునీత యాదవ్



మౌలాలి, మార్చి 2, (ప్రజాజ్యోతి): ఈ నెల 3వ తేదీ ఆదివారం నాడు మౌలాలి డివిజన్ లో నిర్వహించబోయే పల్స్ పోలియో కార్యక్ర మంలో ఐదేళ్ళలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. శనివారం మౌలాలి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రిషిత, కార్పొరేటర్ ను కలిసి,డివిజన్ లో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించడానికి హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ...ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పోలియో రహిత మౌలాలిగా తీర్చిదిద్దేం దుకు సహకరించాలని కోరారు. డాక్టర్ రిషిత మాట్లాడు తూ... ఐదేళ్ల లోపున్న తమ చిన్నారులను మౌలాలి లోని పల్స్ పోలియో కేంద్రాలకి తీసు కుని వచ్చి, తప్పని సరిగా పోలియో డ్రాప్స్ వేయించాలని కోరారు. ఆదివా రం చుక్కల మందు వేయించుకోని వారిని గుర్తించి, మరుసటి రెండు రోజులు 4,5 వ తేదీలలో తమ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. కాబట్టి పిల్లల తల్లి దండ్రు లు, కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ సభ్యులు, యువ జన సంఘాల ప్రతినిధు లు, కుల సంఘాల నాయ కులు, రాజకీయ నాయ కులు తమ సిబ్బందికి సహకరించి సహకరించి పల్స్ పోలియో కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# మల్కాజిగిరి ఎంపీ టిక్కెట్ 'ఈటెల రాజేందర్'కి కేటాయించడం హర్షనీయం: మేకల మోహన్ యాదవ్



మౌలాలి, మార్చి 2, (ప్రజాజ్యోతి): సీనియర్ నేత, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ చేసిన సేవలను,పోరాటా లను గుర్తించి బీజేపీ అధిష్ఠానం ఆయనకు మల్కాజిగిరి ఎంపీ టికెట్ కేటాయించ డం హర్షనీయమని న్యూ ఫోరం ఫర్ బెటర్ మల్కా జిగిరి కమిటీ అధ్యక్షుడు మోహన్ యాదవ్ అన్నారు. శనివారం న్యూ ఫోరం ఫర్ బెటర్ మల్కాజిగిరి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నాయకుడు, బీసీ నాయకుడు ఈటెల రాజేందర్ కు మల్కాజి గిరి ఎంపీ టికెట్ ఇవ్వడం తమందరికి ఎంతో సంతో షంగా ఉ ందన్నారు. ఈ సారి మల్కాజిగిరి ప్రజలు ఆయనను భారీ మెజారి టీతో గెలిపించడానికి ఉ వ్విళ్లూరుతున్నారని చెప్పారు. 'ఈటెల' కు మల్కాజిగిరి నియోజక వర్గం ప్రజలందరికీ సన్నిహిత సంబంధాలున్నా యన్నారు. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ, బలంగా తన గళం వినిపిస్తూ,అందరికీ అందుబాటులో ఉండే నేతగా ఈటెల రాజేందర్ కు మంచి గుర్తింపు ఉ ందన్నారు. త్వరలో జరగబోయే మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలను ధీటుగా ఎదుర్కొని, బీజేపీని భారీ మెజారిటీ తో గెలిపించ గలరని స్థానిక ప్రజలు భావిస్తున్నారని తెలిపా రు. ఈ నేపథ్యంలో ఈటెల రాజేందర్ కు మల్కాజిగిరి ఎంపీ టిక్కెట్ కేటాయిం చడంతో, బీజేపీ గెలుపు నల్లేరుపై నడకగా మారిం దన్నారు. ఆయనకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ,ఆయన గెలుపు కోసం తామంతా అహర్నిశలు కృషి చేస్తా మని మోహన్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ సమా వేశంలో న్యూ ఫోరం ఫర్ బెటర్ మల్కాజిగిరి కమిటీ ఉపాధ్యక్షు లు జగదీష్ గౌడ్, పాండు రంగాచారి, కార్యదర్శి రాకేష్, కిరణ్, భద్రా రెడ్డి, సభ్యులు ప్రవీణ్, రాజు, కిషోర్,మహేందర్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దానాలలో కెల్లా 'అన్నదానం' మిన్న : డాక్టర్ ఎం బీ ఆర్ కామేశ్వర్ రావు






మల్కాజిగిరి,మార్చి 2, (ప్రజాజ్యోతి) : అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు అన్నారు. శనివారం సాయంత్రం సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో దాత ఉష తల్లి లలిత పద్మావతి ఆర్థిక సహాయంతో అశ్రిత బాయ్స్ హోమ్ లోని 40 మంది బాలలకు ఒక్క పూట భోజనాన్ని అంద చేశారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లా డుతూ..అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ఆకలి తో ఉన్న వారికి పట్టెడు అన్నం పెట్టడం పుణ్య కార్యమన్నారు. సామాజిక సేవే లక్ష్యంగా 'సురభి వారధి ఫౌండేషన్' ముందుకు వెళు తుంద న్నారు. పేదలకు సేవ చేయడమే తమ ఫౌండే షన్ ఏకైక ధ్యేయమని తెలిపారు. ఇందులో భాగంగానే తమ స్వంత డబ్బులతో పాటుగా, పలువురు దాతలు సహృదయంతో అంద చేస్తున్న ఆర్థిక సహాయం తో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మానవ సేవే- మాధవ సేవ అని తాను భావిస్తానని, తన ద్వారా పేదలకు కూసింతైనా మేలు జరిగితే చాలు అని,అదే తనకి ఎంతో సంతృప్తిని కలిగిస్తుం దన్నారు. మానవతా ధృక్పధంతో పేదలను ఆదుకోవడానికి ఇలాంటి సత్కార్యాలకు దాతలు ముందుకు వచ్చి, తమ సేవా సంస్థకు విరాళాలు అందచేయాలని కామే శ్వర్ రావు కోరారు. దాతలు అందచేసే విరాళాలను తమ ఫౌండేషన్ పేరిట సద్విని యోగం చేస్తామని ఆయ న తెలిపారు. పేదరికంతో బాధ పడుతున్న వారికి దుస్తులు, మందులు, పుస్తకాలు, కిరాణా సామాగ్రిని అంద చేయ డానికి వినియోగిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో సునిత, వెంకట్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించకపోతే ఇకనుండి ఏ మందులు సరఫరా చేయలేం

## – ప్రభుత్వానికి ట్విన్ సిటీస్ హాస్పిటల్స్ సప్లయర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి




ఖైరతాబాద్: మార్చి 02(ప్రజా జ్యోతి) ప్రభుత్వం నుంచి తమకు రావాల్సిన బకాయిలు చెల్లించకపోతే ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ఈఎస్ఐ ఆసుపత్రి కి సైతం మందులు, చికిత్సలకు వినియోగించే వైద్య పరికరాలను సరఫరా చేయలేమని ట్విన్ సిటీస్ హాస్పిటల్స్ సప్లయర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు రాంచందర్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీచేసిన టెండర్ నోటిఫికేషన్ ద్వారా టెండర్లు పొంది గాంధీ, ఉస్మానియా, నిమ్స్, నీలోఫర్ లతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు, కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఈఎస్ఐసి ఆసుపత్రులకు మందులు, రోగులకు అవసరమైన వైద్య పరికరాల సరఫరా చేస్తున్నామని తెలిపారు. గత ఏడాది ఆగస్టు నుంచి తమకు రావాల్సిన బకాయిలు దాదాపు 400 కోట్ల రూపాయలు రాకపోవడంతో ఇబ్బందులు ఎదు-ర్కోవాల్సి వస్తుందన్నారు. గత ఆగస్టు నుండి తమకు రావాల్సిన 80 కోట్ల రూపాయలు చెక్కుల రూపంలో పడేసి ఉంచారని, ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ లో సంప్రదించమని చెపుతున్నారని, తాము ఈ ఎస్ ఐ కి సప్లై చేసి ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ కు వెళ్ళమనడం ఎంతవరకు సమంజసం అన్నారు. గత సంవత్సరం ఈ ఎస్ ఐ కోసం బడ్జెట్ నిధుల పేరిట 62 కోట్లు విడుదల చేస్తామంటూ ఒక నామ మాత్రమైన పత్రాన్ని విడుదల చేశారు తప్ప నిధులు మాత్రం మంజూరు చేయలేదన్నారు. తమ అసోసియేషన్ వారు సప్లై చేసే మందులు క్యాన్సర్,అనస్తీషియా వంటి పేషేంట్ లకు అత్యవసర మందులేనని,వీటితో పాటు సి ప్యాక్ మెషిన్, ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్ వంటి పరికరాలను కూడా సప్లై చేస్తామని, ఇవి లేకుంటే పేషేంట్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో మంత్రులను, అధికారులను కలిసి ఎంత విన్నవించుకున్నా మాకు గత సంవత్సరం నుండి ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని,ఇదుగో ఇస్తున్నాం అంటున్నారే తప్ప నిధులు మాత్రం విడుదల కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై ఒక కేంద్ర అధికారికి వినతి పత్రం అందిస్తే ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి తాము ఈ ఎస్ ఐ కోసం నిధులు అందజేశామని తెలిపారన్నారు. తమ పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని బ్యాంకులకు బాకీలు చెల్లిస్తేనే కొత్త రుణాలు ఇస్తామని అంటున్నారని అన్నారు. ఈ నెల తమకు నిధులు విడుదల చేయకపోతే రోడ్డు న పడే పరిస్థితి తమకు వస్తుందని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాసుపత్రికి పేదలే పేషేంట్లు గా వస్తారని మా వద్ద ఇప్పటి వరకు ఎంత అవకాశం ఉ ంటే అంతగా మందులు సప్లై చేస్తూ వచ్చామని తెలిపారు .తమ అసోసియేషన్ లో ఉన్న వారికి ఒక్కొక్కరికి కోట్ల రూపాయల బకాయిలు రావలసి ఉ ందని ఈ విషయమై సంబంధిత అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులకు ఇబ్బందులు కలిగించే ఉద్దేశం తమకు లేకపోయినా ఆర్థిక వనరులు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో సరఫరా చేయలేని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య జటిలం కాక ముందే ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గిరీష్ భట్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకే వర్గానికి చెందిన వారికే పదవులు దక్కుతున్నాయి

### – రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు




**ఖైరతాబాద్: మార్చి02 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకే వర్గానికి చెందిన వారికే పదువులు దక్కుతున్నాయని బీసీ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీరాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఆ సంఘం అధ్యక్షులు దాసు సురేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ మాట్లాడుతూ.. బీసీలురాజ్యాధికారం సాదంచాలంటే అలుపెరుగని పోరాటాలు క్షేత్రస్థాయిలో చేయాలని అన్నారు. ప్రజాభవన్ కు జ్యోతిరావుపూలే అని నామకరణ చేసినంత మాత్రాన ఆ మహనీయుని ఆశయాలను నెరవేర్చినట్టుకాదన్నారు. సబ్బండ వర్గాలకు సామాజిక న్యాయం చేసినప్పుడే హామీ నెరవేరుతుందన్నారు. అనంతరం మాజీ ఎంపీ అజీజ్ పాషా మాట్లాడుతూ.. బీసీలు, అణగారినవర్గాలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగనిదే రాజకీయంగా ఎదగడం కష్టమన్నారు. బీసీలకు ప్రత్యేక పారిశ్రామిక పాలసీ, ఫైనాన్స్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన కొనసాగిస్తున్నామని, సామాజిక న్యాయ సాధన చేకూరుస్తామని అనేక వాగ్దానాలు చేసి చివరకు రాష్ట్రంలో సీఎం సామాజికవర్గానికే న్యాయం చేస్తూ ఇతర వర్గాలను అపహాస్యం, అవహేళన చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్లో ఓబీసీ స్టాండింగ్ కమిటీ మాదిరిగా తెలంగాణఅసెంబ్లీలో బీసీ లెజిస్లేచర్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మాట్లాడుతూ.. రాజ్యాధికార మూలాల చరిత్రలోనే ఉన్నాయని, అనాధిగా బడుగులు ఆత్మగౌరవాన్ని మరిచిపోతున్నారని అన్నారు. దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ వర్గాలు తమ చరిత్రను తెలుసుకోగలిగినప్పుడే భవిష్యత్ నిర్మాణం జరుగుతుందని, రాజ్యాధికారం సొంతమవుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీసీ రాజ్యాధికార సమితి గౌరవ అధ్యక్షులు దొంత ఆనందం, బీసీ ఉద్యోగుల సంఘాల చైర్మన్ దానకర్ణాచారి, దక్షిణ భారత కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు వేల్పూరి శ్రీనివాస్, పద్మశాలి సంఘం అధ్యక్షులు బూర మల్లేశం, బీజేపీ బీసీ మోర్చా నాయకులు బి. లక్ష్మణ్, ఆళ్ల రామకృష్ణ, యుగేందర్ యాదవ్, కృష్ణలత, రోజా నేత, జక్కని సంజయ్, బి. లక్ష్మణ్ తదిరతులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ని వెంటనే రద్దు చేయాలి

### – ముదిరాజ్ సంఘాల డిమాండ్



**ఖైరతాబాద్:మార్చి 02 (ప్రజా జ్యోతి)** కోకాపేటలో గత ప్రభుత్వం మంజూరు చేసిన ఆత్మ గౌరవ భవన స్థలం నిర్మాణ విషయంలో ఎమ్మెల్సీ బండా ప్రకాష్ ఏకపక్ష నిర్ణయంతో తనకు సంబంధించిన ముగ్గురు వ్యక్తులతో ఏర్పాటుచేసిన తెలంగాణ ముదిరాజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ని వెంటనే రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో..తెలంగాణ ముదిరాజ్ మహా సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీను,ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చొప్పరి శంకర్, కార్యదర్శి అల్లుడు జగన్ తదితరులు హాజరై మాట్లాడారు... ట్రస్ట్ ని ఏర్పాటు చేసినప్పుడు ఏ ముదిరాజు సంఘాల సలహాలు సూచనలు పట్టించుకోకుండా ఏర్పాటుచేసిన ట్రస్టులోని అక్రమాలను సుమోటోగా తీసుకొని వెంటనే విచారించవలసిందిగా కోరారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ముదిరాజుల పట్ల వివక్షత చూపి తమ పతనాన్ని కోరి తెచ్చుకుంది అని విమర్శించారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపక్షపాతి అని తాము భావిస్తున్నందున వెంటనే ముదిరాజుల అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేస్తూ ముదిరాజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ను రద్దుచేసి ముదిరాజ్ సంఘాలతో చర్చించి నూతన ట్రస్ట్ ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ముదిరాజ్ కులస్తులను బీసీ–డికేటగిరీ నుంచి బీసీ ఏ కేటగిరీలో చేర్చి ముదిరాజ్ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ముదిరాజ్ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గోడ పత్రికలను ఆవిష్కరించిన ఆలయ కమిటీ సభ్యులు




**మల్లాపూర్ మార్చ్ 2 ( ప్రజా జ్యోతి) :** మల్లాపూర్ మండలకేంద్రంలో కొలువుదీరిన శ్రీ కనక సోమేశ్వర స్వామి జాతర మహాశివరాత్రి ఉత్సవాలు ఈనెల 8న ప్రారంభమయ్యే జాతర ఉత్సవాన్ని పురస్కరించుకుని గోడపత్రికలను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి ప్రజా ప్రతినిధులు,శివదీక్ష పరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంఘ రాజన్న మాజీ జెడ్పిటిసి పిల్లల జలపతి రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉద్దం శరత్ గౌడ్ మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్ రెడ్డి బిజెపి మాజీ అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు ముష్కరి రమేష్ కొప్పుల మహేష్ రెడ్డి క్యాతం జీవన్ రెడ్డి వెలుముల రాజారెడ్డి సిరిపురం రవీందర్ బండారి శివ ముష్కరి రాకేష్ ముస్కరి భూమేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## శ్రీపాద రావు రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శం

### – కరీంనగర్ డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ




**కరీంనగర్, మార్చి 2, (ప్రజాజ్యోతి):** మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుదిళ్ల శ్రీపాద రావు జయంతి సందర్భంగా జిల్లా మరియు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్నటువంటి శ్రీపాద రావు విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు హాజరై జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులతో కలిసి శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నగరంలోని బస్టాండ్ వద్ద ఉన్న శ్రీపాదరావు విగ్రహానికి మొదటిసారిగా అధికారికంగా నిర్వహిస్తున్నటువంటి శ్రీపాద రావు జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ పమేల సత్పతితో కలిసి మానకొండూరు ఎమ్మెల్యే ఖమ్మంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శ్రీపాద రావు జయంతిని పురస్కరించుకొని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ పెద్దలు స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 87వ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తూ జిల్లాకు వారు చేసిన సేవలను స్మరించుకోవడం జరుగుతుందని, వారు స్పీకర్ పదవితో పాటు వివిధ హొదాలలో ప్రజాసేవ చేసి రాష్ట్ర జిల్లా రాజకీయాలలో సుదీర్ఘకాలం కొనసాగిన వ్యక్తి అన్నారు. వారి ఆదర్శవంతమైన వారి జీవితాన్ని నేటి తరానికి తెలియజేయాలని ఉద్దేశంతో పట్టణంలోని బస్టాండ్ కూడలిలో వారి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేసి ప్రజలు గుండెల్లో నిలిచిపోయిన శ్రీపాద రావు చూపిన సన్మార్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులమైన మేమంతా నడుస్తామని, వారి ఆశయ సాధన కోసం లక్ష్యసాధన కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు వైద్యుల అంజన్ కుమార్, సమద్ నవాబ్, చర్ల పద్మ, ఎండి తాజ్, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, సిరాజ్ హుస్సేన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్, అఖిల్, కుర్ర పోచయ, ములకల ప్రవీణ్, బొబ్బిలి విక్టర్, గడ్డం విలాస్ రెడ్డి, సలీముద్దీన్, నిహాల్ షబానా మహమ్మద్, హనీఫ్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, దండి రవీందర్, దన్నా సింగ్, కుంభాల రాజకుమార్, పడిశెట్టి భూమయ్య, ఎండి చాంద్, జ్యోతి రెడ్డి, పురంల రమేష్, వంగల విద్యాసాగర్, నెల్లి నరేష్, గంగుల దిలీప్, సిరిపురం నాగప్రసాద్, జీడి రమేష్, రోడ్ల సతీష్, మాలోతు మహాలక్ష్మి, కంకణాల అనిల్ కుమార్, గుప్తా మాదాసు శ్రీనివాసు, చింతల కిషన్, వాసిం, ఎస్డి అజ్మత్, హస్త పురం రమేష్, ముక్క భాస్కర్, తాళ్ల పెల్లి అంజయ్య గౌడ్, గడప అజయ్, కరీం, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోతారపు సురేందర్, మంద మహేష్, హస్త పురం తిరుమల, కటకం కృష్ణ, మామిడి సత్యనారాయణ రెడ్డి, వీర దేవేందర్, ఖయ్యూం, మెతుకు కాంతయ్య, ఏజ్రా జయకుమార్, పరదాల లింగమూర్తి, శ్రీరాములు రమేష్, కొట్టే ప్రభాకర్, సర్వర్, మెతుకు కాంతయ్య, కరీం సర్వర్, సిరికొండ, శివప్రసాద్, బషీర్, తదితరులు పాల్గొన్నారు.